## ఈవారం కథ

# స్వయంవరం

‘సీతాసత్య’

“అయితే మరో వారం రోజుల్లో నీ జైలు జీవితం ప్రారంభమౌతుందన్న మాట” అంది హైందవి, సుచరిత ఇచ్చిన శుభలేఖ నందుకుని చూస్తూ.

“పోవే! నీ మాటలూ నువ్వూను, ‘శుభం పలకరా పెళ్ళికొడుకా!’ అంటే ‘పెళ్ళి కూతురు ముండెక్కడ చచ్చిందీ?’ అన్నాట్ట వెనకటికి నీలాంటివాడే ఎవడో!” అంది సుచరిత బుంగమూతి పెట్టి మిత్రురాలిమీద కోపాన్నభినయిస్తూ.

“హోయబ్బో.. ఎంత కోపం వొచ్చిందే నీకు! ఇంకా పెళ్ళికాకుండానే పాత సామెతలు ఉదహరిస్తున్నావంటే పెళ్ళయిన్తర్వాత నిన్నసలు పట్టుకోలేమేమో!’ అంది హైందవి కవ్వింపుగా.

“సరేలే, నీ మాటలకేం గాని, పెళ్ళికి మూడ్రోజుల ముందుగానే రావాలి. సరిగ్గా ముహూర్తం సమయానికి దిగబడితే సరిపోతుందనుకుంటున్నావేమో? జాగ్రత్త!” అంది సుచరిత వెళ్ళేందుకు సిద్ధమౌతూ.

“ఉండవే. రాకరాక వచ్చావు. పెళ్ళయాక ఎలాగూ జైలర్‌గారి.. సారీ భర్తగారి అనుమతి తీసుకుంటేనే గానీ గడపదాటి రావడానికి కుదర్దేమో? ఇప్పుడైనా కాస్త సర్దాగా మాట్లాడు మరీ!” అంది హైందవి దీర్ఘంతీస్తూ.

“హు. నీతో వచ్చిన గొడవే ఇది. అందుకే ముందుగా మిగిలినవాళ్ళకు శుభలేఖలు పంచాక నీ దగ్గరకొద్దామనుకున్నాను మొదట. కానీ ఆ విషయం తర్వాత నీకు తెలిస్తే ‘ఏవే ఊళ్ళోవాళ్ళందరికీ ఇచ్చొచ్చాక ఆఖర్న మిగిలిన కార్డుముక్క నా మొహంమీద కొట్టడానికొచ్చావా?’ అని నామీద విరుచుకుపడతావేమోనని ముందుగా నీ దగ్గరకే వచ్చాను. ఇంకా చాలా చోట్లకు వెళ్ళాలి. ఇప్పుడు నన్నొదిలేయ్! సాయంత్రం వీలు చూసుకుని వస్తాగా!” అంది సుచరిత.

మిత్రురాలి మాటలకు పెద్దగా నవ్వింది అంది హైందవి “వెరీగుడ్! ఆ మాత్రం భయం వుంది కదా నేనంటే! జీవితంలో పైకొచ్చే లక్షణాలు కనిపిస్తున్నాయి నీలో. శుభలేఖలు పంచేందుకు నేను తోడొస్తాను కానీ, కాస్సేపలా కూర్చో. నీక్కాబోయే మొగుడి చదువేమిటో, ఉద్యోగమేమిటో, రేటెంతో చెబ్దూగాని.”

“మహాతల్లీ. నీ యక్ష ప్రశ్నలకు నేను సమాధానం చెప్పలేను కానీ, నన్నొదిలేయ్!” అంది సుచరిత నిస్సహాయంగా చూస్తూ.

“అయ్యయ్యో! కాబోయే మొగుడి గురించి ఈమాత్రం వివరాలు చెప్పేందుకు కష్టమైతే ఎలాగే? రేపు మీ ఆయన ఆఫీస్ నుంచొచ్చేసరికి రోజుకో కథెలా చెబుతావే? నిన్ను చూస్తోంటే జాలేస్తోంది” అంది హైందవి కళ్ళు పెద్దవిచేసి కుడిచేతి వేళ్ళను తెరచిన నోటి కడ్డంగా వుంచుకుంటూ.

సుచరిత తెల్లబోయింది మిత్రురాలి మాటలకు. “రోజుకో కథ చెప్పడమేమిటే? నీ మాటలు నాకేమీ అర్థంకావడంలేదు” అంది ఆశ్చర్యంగా చూస్తూ.

“కథా?! సరేలే పెళ్ళాలు కావ్యాలు వల్లించినా మొగుళ్ళు తృప్తిపడడం లేదిటీవల. నీ మొగుడు కథల్తో తృప్తిపడేవాడైతే నువ్వదృష్టవంతురాలివే” అంది హైందవి.

సుచరిత ఆశ్చర్యం రెట్టింపైంది. “ఏవిటే ఇందాక కథలన్నావు! ఇప్పుడు కావ్యాలంటున్నావు! నీకు పిచ్చేమీ ఎక్కలేదు కదా?!” అంది సుచరిత మిత్రురాలివేపు అనుమానంగా చూస్తూ.

“నీ దయవల్ల ఇంకా లేదులే. కొత్త వీర కొనుక్కోవాలంటే ఏ పండుగనో అడ్డం పెట్టుకుని మొగుడికే వ్రతకథో చెప్పాల్సిందే కదా? కూర మాడిపోయినా, పప్పులో ఉప్పెక్కువైందని మొగుడు చిటపటలాడినా ఏదో కథ చెప్పాల్సిందే కదా! చొక్కామీది మరకలు ఎందుకు పోలేదని అడిగినా, ఊడిపోయిన గుండీ లెందుకు కుట్టలేదని నిలదీసినా, నాకు చెప్పకుండా పక్కింటావిడతో మార్నింగ్ షో కెందుకెళ్ళావని అడిగినా, ఓ స్టీలు చెంచా కొన్నా, మట్టి కుండీ బేరవాడినా మొగుడికి ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవలసిందే కదా?” అంది హైందవి.

“పోవే, నీవన్నీ విపరీతపు టాలోచనలు. అందరూ అలా వుంటారా ఏవిటి?” అంది సుచరిత, మిత్రురాలి మాటల్ని తేలిగ్గా తీసిపారేస్తూ.

“హమ్మయ్య... పోన్లే కొందరైనా అలా వుంటారని ఒప్పుకున్నట్టే కదా?

అంటే అయిదో, పదో పెట్టి లాటరీ టికెట్  కొనుక్కున్నట్టుగా— అడిగిన రేటిచ్చి మొగుణ్ణి కొనుక్కుంటావు. అదృష్టం వుంటే లాటరీ టికెట్‌కు ప్రైజ్ వచ్చినట్టే, నీ జాతకం బావుంటే నువ్వు చెప్పిందానికి గంగిరెద్దులా తలూపే మొగుడు దొరుకుతాడు. లేకపోతే నువ్విచ్చిన  కట్నం డబ్బుతో తాగొచ్చి నిన్నే చావగొడతాడు. అంతేకదా?" అంది హైందవి స్నేహితురాల్ని మరింత కవ్విస్తూ.

"నీ మొహం! కాలికేస్తే మెడకు, మెడకేస్తే కాలికి ముడిపెడతావు నువ్వు" అంది సుచరిత ఇంకేమనాలో తోచక.

"నేను ముడిపెట్టడం కాదే, రేపు నీ మెళ్ళో మూడు ముళ్ళూ వేశాక చూపిస్తాడు తన ప్రతాపం నీ మొగుడు. అంతవరకూ నీకూ తెలియదు" అంది హైందవి.

"పర్లే నన్నింక బెదరగొట్టకు. నేను చేసుకోబోయే ఆయన ఎటువంటివాడో తెలియదు గానీ నువ్వు మాత్రం ఆయన్ని మించినదాన్లా వున్నావు" అంది సుచరిత దెప్పిపొడుపుగా.

"అదే నేనూ అడుగుతున్నానే.  కూరగాయలు కొనేందుకు బజారుకు వెడితే గీచి గీచి బేరవాడి తాజా కూరగాయల్ని, పుచ్చులు లేని వాటినీ



**"ఏం చేస్తాను? కొంచెం వేగంగా నడుస్తాను. మిమ్మల్ని కూడా నడవమంటాను. లేదా దగ్గర్లో ఆటోరిక్షా లాంటి వాహనం వుందేమో చూస్తాను. ఏవీ దొరకలేదనుకోండి....వెనక్కి తిరిగి, 'హలో బావమరిదీ!' అని పలకరిస్తాను" అన్నాడు శరత్ నవ్వి.**



ఏరుకుని తెచ్చుకుంటామే, లక్షలకు లక్షలు అడిగిన కట్నం ఇస్తూ కూడా అవతలివ్యక్తి మంచివాడని ఖచ్చితంగా తెలుసుకోలేకపోవడమేమిటి?" అంది హైందవి వెక్కిరింతగా.

"మహాతల్లీ! నీ వితండ వాదానికో నమస్కారం! నీ అఖండమైన తెలివితేటలకు నా జోహార్లు! నాకెలానూ తెలివిలేదు. నువ్వైనా తెలివిగా ఆలోచించి, నీ అడుగులకు మడుగులొత్తే మొగుణ్ణెన్నుకోవే! నీకు పెళ్ళయ్యాక మా ఆయన్ని నీ మొగుడి దగ్గరకు పంపిస్తాను శిక్షణకు" అంది సుచరిత.

హైందవి ఏదో అనేలోగానే సుడిగాలిలా ఆ గదిలోకి వచ్చింది హైందవి తల్లి.

"మా బాగా చెప్పావమ్మా, అలా గడ్డి పెట్టు. రోజూ దీనికి చెప్పలేక నాకు పిచ్చెక్కుతోంది. శుభమాని నువ్వు పెళ్ళికబురు చెప్పేందుకొస్తే, దీని అతి తెలివంతా నీ దగ్గర ఒలకబోస్తోంది! అందరూ నీలానే వుంటారా? ఏనాడో మీ అమ్మా,నాన్న పుణ్యం చేసుకోబట్టి నువ్వు వాళ్ళ కడుపున పుట్టావు. నేనేం పాపం చేసుకున్నానో మరి, నా కడుపున పడిందిది" అంటూ కళ్ళొత్తుకుందావిడ.

పరిస్థితిలా మారిపోయేసరికి సుచరిత కలవరపడింది. "ఊరుకోండి పిన్నిగారూ, ఇప్పుడేవైందని?!" అంటూ ఆవిణ్ణి ఓదార్చబోయింది.

"ఊరుకుంటానమ్మా, వండివార్చి ఇంట్లో పడుండేదాన్ని ఊరుకోకేం చేస్తాను? అంతా నా కర్మ! ఒకర్ననుకునేం లాభం? ప్రతి క్లాసులోను ఫస్టు మార్కులు తెచ్చుకుంటోందని నా మాట వినిపించుకోకుండా చదివించారు దాన్ని. చదువువల్ల తెలివితేటలెక్కువై కాబోలు మేమేం చెప్పినా దాని తలకెక్కడంలేదు.

'పెళ్ళిచూపులు చూసుకుందుకొస్తున్నారే!' అంటే 'నేనేవైనా సంతలో పశువునా?' అంటుంది.

'నగలు పెట్టుకో తల్లీ, ఎంత అందగత్తెకైనా అలంకరణ కావాలి!' అంటే, 'నేనేమైనా గుళ్లో అమ్మవారినా?' అంటుంది. 'మంచి చీర కట్టుకో అమ్మా!' అంటే, 'వచ్చేవాళ్ళు నా చీర చూడ్డానికొస్తున్నారా! నన్ను చూసుకుందుకొస్తున్నారా?' అంటుంది.

కట్నం ప్రసక్తి వస్తే, పెళ్ళిచూపులకొచ్చినవారిని 'మీకు సిగ్గులేదూ? మేమిచ్చే డబ్బుల్తో వ్యాపారం చేసి బ్రతుకుదామనుకుంటున్నారా' అని నిలదీస్తుంది.

తనకంటే తక్కువ చదువుకున్నవాడు పెళ్ళిచూపులకొస్తే 'నేనుద్యోగం చేస్తాను, నువ్వు వంట చేస్తావా మరి!' అని తింగరదాన్లా అడుగుతుంది.

దీనికసలు మేం బ్రతికుండగా పెళ్ళవుతుందా?" అంటూ ముక్కు ఎగబీల్చసాగిందావిడ.

సుచరిత మిత్రురాలివైపు కోపంగా చూసింది. హైందవి అందుకు బాధపడకపోగా కిలకిలా నవ్వింది.

కూతురి నవ్వు విని చిర్రెత్తుకొచ్చిందావిడకు. "నవ్వవే నవ్వు! ఇంకా గట్టిగా నవ్వు! నేను చచ్చాక అప్పుడేడుద్దువుగానిలే. అప్పటివరకు ఇలాగే నవ్వుతూ మమ్మల్ని నవ్వులపాల్జేయి" అంటూ విసురుగా లోపలికి వెళ్ళిపోయిందావిడ.

సుచరితకు మిత్రరాలి మీద పట్టరానంత కోపంగా వుంది, ఆమె ధోరణి చూస్తుంటే. "నవ్వేందుకే సిగ్గులేకుండా? మీ అమ్మగారెంత బాధపడుతున్నారో తెలియడం లేదూ నీకు?" అంది రోషంగా.

"నవ్వకేం చేయమంటావే? ముక్కూ మొహం తెలియనివాడెవడో పెళ్ళి చూపులకొస్తాడు. వాడింట్లో చిరుగుల బనీనూ, ఎలాస్టిక్ వదులైపోయిన అండర్‌వేరూ వేసుకునేవాడైనా, పెళ్ళిచూపుల కొచ్చేటప్పుడు, అద్దె బట్టలో, అరువు బట్టలో వేసుకుని ట్రిమ్‌గా తయారై వచ్చి మనముందు పోజు కొడ్తాడు.

వాడొక్కడే కాకుండా, వాడి అక్కలూ, వదినలూ, అమ్మా, మేనత్తా ఇత్యాది సజ్జంతా మనం పెట్టేది మేసేందుకొస్తారు. వాళ్ళంతా మనింట్లో వున్న కుర్చీల్లో సర్దుకుంటే, మనం మాత్రం చాపమీద కూర్చుని తలొంచుకోవాలి.

'తలెత్తమ్మా!' అంటే ఎత్తాలి. పెళ్ళికొడుకు మనవైపు వంకర చూపులు చూసినా మనం కళ్ళు కూడా కదపకూడదు. పెళ్ళికొడుకు లొట్టలేసినా ఫర్వాలేదు. మనం మాత్రం గుటక కూడా వేయకూడదు.

అక్కడితో తృప్తిపడతారా? ఉహు బంగారమూ, కట్నమూ, పెట్టుపోతలూ? వాళ్ళ కోరికలకు అంతెక్కడుందే?" అంది హైందవి ఆవేశంగా.

"అవన్నీ మనకెందుకే? ఆడపిల్లలకు పెళ్ళిళ్లు చేయడం, మగపిల్లలకు చదువులు చెప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేలా చూడడం తల్లిదండ్రుల బాధ్యత. కుక్క చేయాల్సిన పని గాడిద చేయకూడదు. గుర్తుంచుకో!" అంది సుచరిత.

"అబ్బో నీకూ మాటలొచ్చే! ఏమో అనుకున్నాను. ఫర్వాలేదు. ఏ ఎండకా గొడుగు పట్టి మొగుణ్ణి కొంగుకు కట్టుకోగల తెలివితేటలున్నట్టే కనిపిస్తున్నాయి నీకు.

మొగుడు తాగొచ్చి మీద పడితే, చెంపమీద ముద్దు పెట్టుకోగల జాదూతనమూ, చావగొడితే నోరెత్తని సహనమూ, డబ్బు తెమ్మని వేధిస్తే పుట్టింటి వాళ్ళను పీక్కుతినగల చాకచక్యమూ కూడా అలవాటు చేసుకో! సుఖపడిపోతావు" అంది హైందవి కసిగా.

సుచరిత ఉలిక్కిపడి తమాయించుకుని అంది "నీదంతా విపరీతం! విషయాన్నెపుడూ నెగెటివ్‌గానే ఆలోచిస్తావు కానీ పాజిటివ్‌గా తీసుకోవెందుకనీ? నాకంటే రెండేళ్ళు పెద్దదానివి కావడం వల్లా? లేకపోతే ప్రపంచంలోని చెడునంతటినీ ప్రతిఘటించాలని దురాశా?

ఇలా వచ్చిన సంబంధానికల్లా వంకలు పెడితే అసలు పెళ్ళవుతుందనే నమ్మకం వుందా నీకూ? ఇరవైరెండేళ్లొచ్చాయి. ఇంకెప్పుడు చేసుకుంటావే పెళ్ళీ? అసలు పెళ్ళే చేసుకోనంటావా కొంపదీసి!"

"ఎందుకు చేసుకోనూ? మహ దర్జాగా చేసుకుంటాను. అందుకేర్పాట్లు చేసే వుంచాను. అదంతా సాయంత్రం చెప్తాను. మన మిత్రురాళ్ళకు శుభలేఖలు పంచాలన్నావు కదా! ఇప్పటికే ఆలస్యమైపోయింది. పద, బయటకు వెళ్ళొద్దాం" అంది హైందవి.

పదేళ్ళనుంచీ స్నేహం చేస్తోన్నా, హైందవి అంటే ఏమిటో ఇంతవరకు అర్థంకాలేదు సుచరితకు. అందుకే మాట్లాడేందుకు నోరు పెగలక అలాగే చూస్తుండిపోయింది మిత్రురాల్ని.

* * *

ఆరోజు సాయంత్రం సుచరితను తన గదిలోకి తీసుకువెళ్ళి తలుపు గడియపెట్టి వచ్చింది హైందవి. అలమారలోంచి ఓ ఫైలు తీసి సుచరిత కందిస్తూ "చూడు" అంది.

ఆ ఫైల్ అందుకుని తెరిచింది సుచరిత. పేపర్ కటింగ్‌లూ, ఉత్తరాలూ,

ఫొటోలు ఫైల్‌చేయబడి వున్నాయందులో.

వాటినన్నిటినీ ఓసారి త్రిప్పిచూసి ఇదన్నమాట నీ ప్లాన్! అమ్మా, నాన్నా చూసిన సంబంధాలను తిరగ్గొట్టి నీ అంతట నువ్వే వివాహ ప్రకటనలు చేసుకుని వరుడి నెన్నుకోవాలని నిశ్చయించుకున్నావన్నమాట. ఇందులోనైనా ఏమైనా ప్రోగ్రెస్ వుందా? లేకపోతే దీన్ని కూడా ఓ హాబీలానే భావిస్తున్నావా?" అంది సుచరిత.

"నిజం చెప్పాలంటే ప్రకటనలు చూడ్డం, వాళ్ళ కుత్తరాలు రాయడం, ఫొటోలు ఎక్స్‌ఛేంజ్ చేసుకోవడం.. ఇదంతా మొదట్లో హాబీలానే అనిపించింది. కానీ ఇప్పుడిప్పుడే ఈ విషయం గురించి సీరియస్‌గా ఆలోచిస్తున్నాను.

గత రెండు మూడు నెలల్లోనూ సుమారు ముప్పైమంది వివరాలు సేకరించాను. వాళ్ళల్లో కొంతమందికి సరైన చదువు లేకపోతే, మరికొంతమందికి తగిన ఉద్యోగం లేదు. ఉద్యోగమూ, చదువు వున్నవారికి అందచందాల్లేవు.

వారి గుణగణాలు కూడా వారి ఉత్తరాల ద్వారా కొంతవరకు అంచనా వేయగలిగాను. ఫైనల్‌గా ముగ్గుర్ని ఎంపికచేశాను" అంటూ లేచి తన సూట్‌కేస్ తెరిచి, మూడు ఫొటోలు బయటకు తీసింది హైందవి.

వాటిని సుచరిత కందిస్తూ "చూసి నీ అభిప్రాయం చెప్పు" అంది. హైందవి అందించిన ఫొటోలను పరీక్షగా చూసి, తిరిగి వాటి నామెకు అందిస్తూ "చూపులకు బానే వున్నారు. గుణగణాలు కూడా అంచనావేశానన్నావుగా! శుభస్య శీఘ్రం" అంది సుచరిత మిత్రురాలివైపు మెచ్చుకోలుగా చూస్తూ.

"ఇప్పుడీ ముగ్గురిలో ఎవర్నెన్నుకోవాలనేదే నా ముందున్న సమస్య. ఒకతను ఇంజనీరింగ్ పాసై నాలుగేళ్ళనుంచీ ఉద్యోగం చేస్తున్నాడు. ఒక్కడే కొడుకు. తల్లి లేదు. తండ్రి మాత్రం వున్నాడు. ఉన్న ఇద్దరు చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళైపోయాయి. కనుక నా దగ్గర కట్నం తీసుకుని, చెల్లెళ్ళకు మొగుళ్ళను కొనేందు కుపయోగించే అవకాశం లేదు.

మరొకతను– చదువు నాకంటే తక్కువే. బీకాం పాసై ఏదో బాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అంతటితో తృప్తిపడకుండా ప్రైవేట్‌గా పీజీ, వీలైతే సిఏ చేసే ఉద్దేశం కూడా వుందట. ఇద్దరన్నదమ్ముల్లో ఇతను రెండవవాడు. చిన్నప్పుడే తల్లీ దండ్రీ పోతే అన్నావదినల దగ్గర పెరిగాడు.

ఇహ మూడో అతను ఎమ్మెస్సీ చదివి వున్న ఊళ్ళోనే లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిదండ్రులు జీవించేవున్నారు. ఇతడికీ బాదరబందీలు లేవు. ఒక్కడే కొడుకు. తోడబుట్టినవాళ్ళెవరూ లేరు.

ముగ్గురూ సమానంగానే నచ్చారు నాకు. కానీ ముగ్గుర్నీ చేసుకోలేను కదా! అందుకే వాళ్ళతో వ్యక్తిగతంగా మాట్లాడాక ఫైనల్‌గా ఒకర్నెన్నుకోవాలని నిశ్చయించుకున్నాను" అంది హైందవి.

"నాకెంతో సంతోషంగా వుందే!" అంది సుచరిత స్నేహితురాల్ని మనఃస్ఫూర్తిగా అభినందిస్తూ.

* * *

సాయంత్రం అయిదుగంటల సమయం.

ఆ పార్క్‌లో జనం సందడి అప్పుడప్పుడే ప్రారంభమౌతోంది. అయిదు నిమిషాల క్రితం ఆ పార్క్‌లోకి ప్రవేశించిన యువకుడు కాస్సేపటూ, ఇటూ తిరిగాడు. మధ్యలో రెండుసార్లు తన చొక్కా జేబులోంచి ఉత్తరం తీసి చదువుకున్నాడు. అతడి మనసంతా ఏదో చెప్పరాని ఉద్వేగంతో నిండిపోయింది.

కాస్సేపట్లో తనెదుర్కోబోయే అనుభవం తలచుకుంటేనే అతడికి పులకరింత కలుగుతోంది. ఓసారి వాచీవైపు చూసుకున్నాడు. ఇంకా ఇరవై నిమిషాలు. ఆమె సరిగ్గా చెప్పిన సమయానికే రావాలా? ఇంకొంచెం ముందుగా రాకూడదూ?

మెత్తటి పచ్చిక మీద చతికిలపడి కూర్చుని, కళ్ళను పార్క్ గేట్‌కు అప్పగించి తదేక దీక్షతో చూడసాగాడు. సరిగ్గా అయిదున్నర గంటలకు హైందవి పార్క్ గేట్‌లోంచి లోపలికి ప్రవేశిస్తూ చేతికున్న వాచ్ చూసుకుంది.

ఆ యువకుడి హృదయ స్పందన వేగం పెరిగింది. కళ్ళు విప్పార్చుకుని చూశాడు. 'ఎస్.. ఆమే!' లేచి నిలబడి ఆమెకు ఎదురేగాడు.

అటూ ఇటూ చూసుకుంటూ నడుస్తోన్న హైందవి దృష్టి అతడిమీద పడింది. అదే సమయంలో అతడి కళ్ళు, ఆమె కళ్ళతో కలుసుకున్నాయి. ఇరువురి పెదాల మీద చిరునవ్వు ప్రత్యక్షమైంది.

"మీరు శరత్ కదూ?" అంది హైందవి రెండు చేతులూ జోడిస్తూ.

"నమస్తే హైందవిగారూ, మిమ్మల్ని దూరంనుంచి చూడగానే గుర్తుపట్టాను" అన్నాడతడు.

మందహాసం చేసి, "చాలాసేపైందా మీరొచ్చి?" అని పలకరిస్తూనే పచ్చికమీద కూర్చుంది హైందవి.

ప్రతి మందహాసం చేస్తూ, తానెంతసేపటినుంచి ఆమెకోసం ఎదురుచూస్తున్నాడో చెప్పి ఆమె పక్కనే కొంచెం దూరంలో కూర్చున్నాడు శరత్.

కుశల ప్రశ్నలయ్యాక అడిగింది హైందవి "నాక్కొన్ని ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అలాగే మీ ప్రశ్నలకు నేనూ సమాధానం చెప్తాను. ముందు మీరడుగుతారా? లేక నేనడగనా?"

"లేడీస్ ఫస్ట్" అన్నాడు శరత్.

అప్పుడతడి పెదాలపై చిరునవ్వు లాస్యం చేసింది.

హైందవి వెంటనే అంది "ఆడదాన్ని అబలగా భావించే మగమహారాజులు తరచుగా చేసే ఆ పద ప్రయోగం నాకు నచ్చదు. ఎనీవే! ప్రారంభించమంటారా?"

ఉలిక్కిపడ్డాడు శరత్. 'ఈ అమ్మాయి చూపులకు బానే వుంది కానీ, పద్ధతి చూస్తే చాలా ప్రమాదకరంగా అనిపిస్తోంది' అనుకోకుండా వుండలేకపోయాడు మనసులో.


ఆటోమేటిక్ టాయ్ రివాల్వర్



MARSHAL ZORO
Rs. 175/-
పోస్టల్ ఛార్జీలు అదనం

50 షాట్లు ఉచితం

BULLET ZORO
Rs. 270/-
పోస్టల్ ఛార్జీలు అదనం

★ లైసెన్స్ అవసరం లేదు

★ పిల్లలకు అపూర్వమైన బహుమతి

★ మహిళలకు ఆత్మ రక్షణ కొరకు

మార్షల్ జోరో మరియు బుల్లెట్ జోరో తుపాకులు మీకు పూర్తి రక్షణ నిస్తాయి. పిక్‌నిక్‌ల కొరకు, డ్రామాలలో, షూటింగ్‌లకు ప్రయాణాలలో మరియు జంతుల బారినుండి రక్షించుకొనుటకు పొగలు విరజిమ్ముతూ ప్రేలే తుపాకి వెంటనే మీ ఆర్డరులను పంపించండి.

PRAGATHI TRADERS (A/3)
(P0) MAIRA BARITH(GAYA)

'తలెత్తమ్మా!' అంటే ఎత్తాలి. పెళ్ళి కొడుకు మనవైపు వంకర చూపులు చూసినా మనం కళ్ళు కూడా కదపకూడదు. పెళ్ళి కొడుకు లొట్టలేసినా ఫర్వా లేదు. మనం మాత్రం గుటక కూడా వేయకూడదు.



"కంగారుపడకండి. సరదాగా అన్నాను. మన చదువులూ, సంపాదనలూ, కుటుంబపు స్థితిగతులూ.. ఇత్యాది విషయాలు మనకిప్పటికే తెలుసు. ఇప్పుడు మనం మాట్లాడుకోబోయేది.. ఐమీన్.. తెల్సుకోవాలనుకుంటున్నది... మన మనస్తత్వాలకు కంపాటిబిలిటీ వుందా, లేదా? అనే విషయం" అంది హైందవి, అర్థోక్తిగా అతడివైపు చూస్తూ.

"సరిగ్గా నా మనసులోని మాటే మీరూ చెప్పారు. ఇహ వదలండి మీ అస్త్రాల్ని" అన్నాడు శరత్, ఏటవాలుగా పడుతోన్న కాంతికిరణాల తాకిడికి తళతళా మెరుస్తోన్న ఆమె ముక్కుపుడకను చూస్తూ.

"పెళ్ళయ్యాక మనిద్దరం కలిసి సరదాగా నడుచుకుంటూ సినిమాకు వెళ్ళామనుకోండి. దార్లో ఎవడో పోకిరీవాడు నా గురించి అసభ్యంగా వ్యాఖ్యానిస్తే అప్పుడు మీరేం చేస్తారు?" అంది హైందవి అతడి ముఖ కవళికల్ని గమనిస్తూ.

ఓ క్షణం ఆలోచించి "నేనింజనీర్ని కదా? అందుకే సినిమా హీరోలా ఫైటింగ్ మాత్రం చేయను" అన్నాడు శరత్ నవ్వే ప్రయత్నం చేస్తూ.

"ఏం చేయరో చెప్పారు. కానీ నేనడుగుతోంది ఏం చేస్తారని" అంది హైందవి తిరిగి.

"ఏం చేస్తాను? కొంచెం వేగంగా నడుస్తాను. మిమ్మల్ని కూడా నడవ మంటాను. లేదా దగ్గర్లో ఏదైనా ఆటోరిక్షాలాంటి వాహనం వుందేమో చూస్తాను. ఏవీ దొరకలేదనుకోండి... వెనక్కి తిరిగి, 'హలో బావమరిదీ!' అని పలకరిస్తాను" అన్నాడు శరత్ నవ్వి.

హైందవి కూడా నవ్వి అంది, "మీ సెన్సాఫ్ హ్యూమర్‌ను, సమయస్ఫూర్తిని అభినందిస్తున్నాను. అంటే సాధ్యమైనంతవరకు పరిస్థితుల్తో రాజీపడడం లేదా పలాయనం చిత్తగించడం మీకిష్టమన్నమాట. సరే, మరో ప్రశ్న. మన పెళ్ళయ్యాక మీ నాన్నగారెలానూ మనతోనే వుంటారు. ఎప్పుడైనా ఆయన మనసుకు కష్టం కలిగేలా నేను ప్రవర్తించాననుకోండి. అప్పుడు మీరెలా రియాక్ట్ అవుతారు?"

"అందరు కొడుకుల్లానే!" అన్నాడు శరత్ ఆమె మనసులో ఏం వుందో ఊహించే ప్రయత్నంచేస్తూ.

"సమయస్ఫూర్తే కాదు, మంచి డిప్లొమసీ కూడా వుంది మీలో. కంగ్రాట్స్! అంటే మీ నాన్నగారి ఎదురుగా నన్ను తిడతారా?"

"అహ.. నా ఉద్దేశం అది కాదు. అయినా అప్పటి పరిస్థితిని బట్టి వుంటుంది కానీ ఇప్పుడెలా చెప్పగలను?" అన్నాడు శరత్.

"అంటే... అవసరమైతే నన్ను తిట్టాల్సి లేదా కొట్టాల్సివచ్చినా రావచ్చా?" అంది హైందవి.

శరత్ కంగారుపడ్డాడు. "నా ఉద్దేశం మీరు తప్పుగా అర్థం చేసుకున్నారు. జరిగిందాంట్లో ఎవరి పొరపాటైనా వుండవచ్చు"

"అదే నేనడిగేది కూడా. ఒకవేళ పొరపాటు నావల్లే జరిగిందనుకోండి. అప్పుడు మీరెలా స్పందిస్తారూ? అని అడుగుతున్నాను". అంది హైందవి.

తడబడ్డాడు శరత్.

ఆమె నవ్వి అంది "మీ రియాక్షన్ నా కర్థమైంది లెండి. మూడవ ప్రశ్న. ఈ ఏడాదితో నా చదువు పూర్తవుతుంది. తర్వాత ఉద్యోగం చేయాలని నా ఉద్దేశం. ఈ విషయంలో మీకేమైనా అభ్యంతరం వుందా?"

శరత్ మొహం మ్లానమైంది. అతడేమీ మాట్లాడలేదు.

"మీకిష్టం లేదని అనుకోవచ్చా?" అంది హైందవి.

"ఎందుకో నాకు మొదటినుంచీ నా భార్య సలక్షణమైన గృహిణిలా ఇంటిపట్టున వుండి బాధ్యతలు చూసుకుంటేనే ఇష్టం" అన్నాడు శరత్ నసుగుతూ.

"దట్సాల్ మిస్టర్ శరత్! మీరేమైనా అడగదల్చుకుంటే అడగొచ్చు" అంది హైందవి.

"మీ ప్రశ్నలద్వారా మీ మనస్తత్వం నాకర్థమైంది. అంతకంటే ప్రత్యేకంగా నేనడగవలసిందీ, ప్రత్యేకంగా తెలుసుకోదగ్గవీ ఏవీ లేవు" అన్నాడు శరత్.

లేచి నిలబడి అంది హైందవి "మీ సమయాన్ని వెచ్చించి ఇంత దూరం వచ్చి నన్ను కలుసుకున్నందుకు చాలా థాంక్స్ శరత్‌గారూ.. పీ..యూ.."

* * *

"ఉద్యోగం చేసే ఆడవాళ్ళంటే నాకెంతో ఇష్టం హైందవిగారూ. నా భార్య తప్పకుండా ఉద్యోగం చేయాలనేది, నా ఊహతోపాటే ఎదుగుతూ వస్తోన్న కోరిక. మీతో మాట్లాడిన రెండు గంటల సమయంలోను చాలా విషయాల్లో ఇంచుమించుగా మన అభిప్రాయాలొకటేననే విషయం బాగా అర్థమైంది నాకు" అన్నాడు విజయ్.

హైందవి కాస్సేపు ఆలోచించి అంది "మీరు బ్యాంకు ఉద్యోగం చేస్తున్నారు. ఉద్యోగరీత్యా మనం వేర్వేరుచోట్ల వుండవలసి రావచ్చు. ఉదాహరణకు ఎప్పుడైనా చాలా కాలంవరకు మనిద్దరమూ కలిసి ఒకే ఊళ్లో వుండలేని పరిస్థితి ఏర్పడి, నేనుద్యోగానికి రాజీనామా చేయాలనుకున్నాననుకోండి. అప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?"

"మీరుద్యోగం మానడం ఎట్టి పరిస్థితుల్లోనూ నాకు ఇష్టం వుండదు హైందవిగారూ. ఈ కరువురోజుల్లో ఒక్కరి జీతంమీద బ్రతకడమనే ఊహే దుర్భరంగా తోస్తుంది నాకు. అందుకే మళ్ళీ చెప్తున్నాను, మీరుద్యోగం వదలాల్సిన పరిస్థితే వస్తే అది బహుశా..." అని ఆగాడు విజయ్.

"విడాకుల వరకు వెళ్ళినా వెళ్ళొచ్చా?" అంది హైందవి.

సందిగ్ధంగా చూశాడు విజయ్.

* * *

ఎగసిపడే సముద్రజలాల్ని, విరిగిపడుతోన్న కెరటాల్ని తమకంగా చూస్తూ అంది హైందవి "నాకు సముద్రమంటే ఎంతో ఇష్టం. మీ మాటల్ని బట్టి మీకు సినిమాలన్నా, రాజకీయాలన్నా ఎంతో ఇష్టమని అనిపించింది నాకు. మన పెళ్ళయ్యాక మీరో రోజు సినిమాకు వెళ్దామన్నారనుకోండి. అదేరోజు నేను బీచ్‌కు వెళ్దామన్నాననుకోండి. మీ ఓటు మీకే వేసుకుంటారా? నాకు వేస్తారా?"

గౌతమ్ నవ్వుతూ అన్నాడు "మన పెళ్ళయ్యాక నా ఇష్టాలూ, మీ ఇష్టాలూ విడివిడిగా వుంటాయనుకోను. ఒకరికెక్కువగా ఇష్టం వుండే విషయాల పట్ల అవతలివారూ ఇష్టాన్ని పెంచుకోవాలి. మీ కిష్టమైన విషయాల పట్ల ఇష్టాన్ని పెంచుకునే ప్రయత్నం తప్పకుండా చేస్తానని నావరకు నేను హామీ ఇవ్వగలను. మీ తృప్తికోసం, మిమ్మల్ని సంతోషపెట్టడం కోసం నా కిష్టంలేని పనిని చేసేందుకు నేను సిద్ధమైనపుడు, మీరూ నాలానే ప్రతిస్పందిస్తారని నా నమ్మకం. కాదంటారా?"

(మిగతా 72వ పేజీలో)

47వ పేజీ తరువాయి

"మీ హృదయం నాకిచ్చేశారు కదా. హార్ట్ లేకుండా మీకు అర్ట్ ఎక్కణ్ణుంచి వస్తోందింకా?" అంటోంది తల్లి.

"అందుకనే నీ హార్టు తీసుకుందామని ఇందాకటి నుంచీ ఇక్కడ వెతుకుతున్నా" రావు అన్నాడు చిలిపిగా.

"అబ్బ! ఏం తెలివి! మా బుచ్చిబాబుకి" అంటూ తల్లి అతన్ని ముద్దులాడిన చప్పుళ్ళు వినబడ్డాయి. భరించలేకపోయాడు సత్యం.

అవేళ సాయంత్రమే తల్లితో చెప్పాడు– "నాన్నగారు నిన్ను వెంటనే బెంగుళూరు రమ్మన్నారు. ఒంట్లో బాగుండలేదట"

"ఆయనకెప్పుడూ ఏదో ఒకటి వస్తూనే ఉంటుంది. కోడలి చేత చేయించుకోమను"


"అమ్మా, నలుగురూ ఏమనుకొంటారో ఆలోచించి చూడు"

"నా బాధ్యతల్లో ఏం లోపం చేశాన్రా? పిల్లల్ని కని పెంచి పెద్ద చేశాను. ఇప్పుడు నేనెలా ఉంటే ఎవడికేం కష్టం? ఇన్నాళ్ళూ ఇంకొకళ్ళ గురించి బతికాను. ఇప్పుడు నాగురించి ఆలోచించుకుంటే పడి ఏడవడం ఎందుకు?"

"ఈ వయసులో ఇలా వేషాలు..."

"ఒరే, నీకు గుర్తుందా? నువ్వు కాలేజీలో చదివేటప్పుడు పనిపిల్లను పాడు చేస్తూ కంటబడ్డావు 'ఏమిట్రా ఇది' అంటే 'ఓ వయస్సు వచ్చాక ఇటువంటివి ఒకరి నొకరు అడక్కూడదమ్మా' అని సమాధానం చెప్పావు!' అంటూ విశాలాక్షి వెళ్లిపోయింది అక్కణ్ణుంచి. తన ధోరణి మార్చుకోలేదు. 'ఎవరేమనుకొన్నా లెక్కలేద'న్నట్టు ప్రవర్తిస్తోంది.

సత్యానికి రావు తలనొప్పిగానే ఉన్నాడు. అమ్మ గుర్తు చేసిన సంఘటన జరిగిన తర్వాత తనకి 'ఇన్‌ఫెక్షన్' వచ్చింది. భయం వేసి అలాంటివి




మానుకున్నాడు. ఇప్పుడు తల్లి ఎలా మానుతుంది?

విశాలాక్షికి గాభరాగా ఉంది నెల తప్పింది. కొంపదీసి కడుపో, కాలో కాదు కదా! రావుని అడిగింది. అతను ఫ్యామిలీ ప్లానింగు ఆపరేషను చేయించుకోలేదట. భార్య చేయించుకొందట. పరిస్థితి చెప్పింది. కంగారుపడకుండా, ఓ వారం వెయిట్ చేసి చూద్దామన్నాడు.

వారమయినా పీరియడ్స్ రాలేదు. గర్భం వచ్చిందేమో! ఈ వయస్సులో కూడా గర్భం వచ్చిన వాళ్ళు తనకు తెలుసు. అబార్షన్ చేయించుకోవాలి. రావునడిగింది. చేయించుకోమన్నాడు. వెంట రమ్మంటే కుదరదన్నాడు.

ఈ ఊరా తనకి కొత్త! కొడుకుని వెంటబెట్టుకుని ఇటువంటి వాటికి ఎలా వెడుతుంది? ఇన్నాళ్ళూ ఇలాటి సంబంధం ఉందేమోనని అనుమానించడం లేదు. ఇలా కడుపొస్తే ఏం జరిగిందో గారంటీగా తెలిసిపోయినట్టే కదా! కొడుకెళ్ళి, కోడలికి చెప్తే? కోడలి ద్వారా వియ్యాలవారికీ, అందరికీ తెలిసిపోదూ?

ఇవన్నీ చెప్తే రావుని బతిమాలింది తనే డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళాలని. రావు ససేమిరా కుదరదన్నాడు. బయటకు రావడానికి వీలుపడదట. కావాలంటే గచ్చాకు, పుచ్చాకు మందు పట్టుకొచ్చి ఇస్తానన్నాడు అసహ్యం వేసింది. బాధ్యత లేనివాడు. సుఖం పొందినంత కాలం పొంది. ఇప్పుడిలాగ...

తల్లిని బెంగుళూరు రైలెక్కించి వస్తూ సత్యం తృప్తిగా నిట్టూర్చాడు. బలానికి టాబ్లెట్లతో బాటు తల్లికి తనిచ్చిన బహిష్టు ఆపే టాబ్లెట్లు పనిచేసినందుకు.

ఇదీ రావు కథ. ఆర్నెల్ల తర్వాత వచ్చి చూస్తే రీటా కనబడింది.

●

(ఈ వారం కథ)
12వ పేజీ తరువాయి

హైందవి గుండె ఒక్కసారి ఆగి కొట్టుకుంది.

"ఏదైనా విషయంలో మీ అమ్మగారూ, నేనూ ఘర్షణపడాల్సి వచ్చిందనుకోండి. మీ నాన్నగారు కూడా మీ అమ్మగార్నే సమర్థించారనుకోండి. అప్పుడు మీరేం చేస్తారో తెల్సుకోవాలని వుంది" అంది హైందవి.

మందహాసం చేస్తూ అన్నాడు గౌతమ్ "తల్లా? పెళ్ళామా? సమస్య ఈనాటిది కాదు. నిన్నమొన్నటివరకు మా బామ్మ బ్రతికేవుంది. కానీ మా అమ్మా, బామ్మా ఏనాడూ ఘర్షణ పడగా నేను చూడలేదు. అంటే అటువంటి పరిస్థితులు మా ఇంట్లో ఏనాడూ ఏర్పడలేదు.

తల్లా? పెళ్ళామా? అనే ప్రశ్న నెదుర్కోవలసిన అవసరం మా నాన్నగారికేనాడూ రాలేదు. నేనాయన కొడుకునే కనుక నా జీవితమూ అలాగే గడిచిపోతుందన్న విశ్వాసం నాకుంది."

ముచ్చటగా అతడివైపు చూస్తూ అంది హైందవి "స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం వుండాలని వాదించేవారిలో నేనూ ఒకదాన్ని. మన పెళ్ళయ్యాక నేను ఉద్యోగంలో చేరితే మీకు గాని, మీ అమ్మా, నాన్నలగ్గానీ అభ్యంతరం వుండే అవకాశం ఏమైనా వుందా?"

గట్టిగా నవ్వి అన్నాడు గౌతమ్ "వెరీ సింపుల్ అండ్ సిల్లీ క్వశ్చన్! ఉడుక్కోకండి. నాకు ఊహ తెలిసినప్పటినుంచి నాకూ, మా నాన్నగారికి పాకెట్ మనీ మా అమ్మే ఇస్తూ వచ్చింది.

ఆరవ తరగతి వరకు మాత్రమే చదువుకున్న మా అమ్మ– ఏనాడూ ఆర్థికంగా తాను అస్వతంత్రురాలినని భావించినట్టుగా నాకు గుర్తులేదు. బహుశః మన పెళ్ళయ్యాక నాకూ, మా నాన్నగారికీ పాకెట్ మనీ మీరే ఇవ్వవలసి రావచ్చు.

ఇహ ఉద్యోగవంటారా? అది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. మీకు చేయాలని వుంటే చేయొచ్చు. ఎప్పుడైనా మానేయాలని వుంటే మానేయొచ్చు. ఆ విషయంలో నానుంచి గానీ, మా అమ్మానాన్నల నుంచి గానీ ఎటువంటి ఆంక్షలూ వుండవని నా హామీ"

హైందవి మనసులో ఆ క్షణంలో చెలరేగిన ఆనందపు తుఫాను కనిపెట్ట గలిగిన సాధనం ఇంతవరకు కనిపెట్టబడలేదు.

"మీ వ్యక్తిత్వం నాకు బాగా నచ్చింది గౌతమ్!" అంది హైందవి మనస్ఫూర్తిగా.

"నా నిర్ణయం ఇప్పుడే చెప్తితీరాలంటారా?" అన్నాడు గౌతమ్.

'ఇంకా మీ నిర్ణయం చెప్పేదేవుందీ?' అన్నట్టు అయోమయంగా చూసింది హైందవి.

మాట్లాడకుండా లేచి నిలబడి, పాంట్ కంటిన ఇసుకను దులుపుకుంటూ తన చేతినామెవైపు చాపాడు గౌతమ్.

—— 0 ——